స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 79 సంచిక 4 25-1-2008 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

జమీన్‌రైతు
పొగతోట, నెల్లూరు - 524 001.
ప్రకటనలకు
98489 66163
98489 66165
99489 95556
చందాలకు
98489 66190


a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

### తన గొయ్యి తానే త్రవ్వుకొన్న వైఎస్...

# అసలుకే ఎసరు?

## పార్టీని బ్రతికించడానికి పదవి వదలమంటారా?



రాజకీయాలలో ఆత్మహత్యలే తప్ప హత్యలుండవన్నది పురాతన కాలం నాటి సామెత. ముప్పైయ్యేళ్ల అనుభవమున్న ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అది తెలియదనుకోలేము. అన్నీ తెలిసి కూడా తెలంగాణా విషయంలో తప్పటడుగులు వేస్తున్నాడు. మూడున్నరేళ్ళపాటు గుంభనంగా వున్న నాయకుడు ఎన్నికలు మబ్బులు క్రమ్ముక వస్తున్న సమయంలో మాట తూలడం గ్రహచారమనుకోవలసిందే. తెలంగాణా విషయం సోనియాగాంధీకి వదలివేశాము, ఆమె ఏ నిర్ణయం తీసుకొంటే దాన్ని పాటిస్తామంటూ చెప్తూ వచ్చాడు ముఖ్యమంత్రి ఇంతకాలం. అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డు లాగా ఆ మాట ఎన్నిసార్లు చెప్పాడో లెక్కలేదు. తన పార్టీ వాళ్లు, తన మంత్రులను కూడా ఆ మాటే చెప్పమని కట్టడి చేసేవాడు. ప్రత్యేక ఫోరంలు పెట్టి, వీర తెలంగాణా వాదులమని డబ్బా కొట్టుక తిరిగిన చిన్నారెడ్డి , జీవన్‌రెడ్డి వంటి వారు సైతం ముఖ్యమంత్రి మాట జవదాట లేదు. అందుకు ప్రతిఫలంగా వారికి మంత్రి పదవులనే బిస్కట్‌లు విసిరేసి మచ్చిక చేసుకున్నాడు వైఎస్. ఇప్పుడా నిగ్రహమంతా ఏమైపోయింది?

సాధారణంగా దిన ప్రతికలు ఏదో ఒక సందర్భం లేనిదే ముఖ్యమంత్రి స్థాయి నేతల ఇంటర్వ్యూలు కోరవు. తమ పత్రిక లేదా ప్రభుత్వ వార్షికోత్సవాలు, ఏదైనా పెద్ద కార్యక్రమం మొదలుపెట్టే సందర్భాలలో మాత్రమే పత్రికలకు ఇంటర్వ్యూలు యిస్తారు. ఇప్పుడు అటువంటి సందర్భం ఏదీ లేదు. ముఖ్యమంత్రే ఆంధ్రజ్యోతి విలేకరులను పిలిచి, ఇంటర్వ్యూ ఇస్తాను తీసుకోండి అన్నాడని చెప్తారు. టిడిపి బిసి గర్జన జరపనున్నది కాబట్టి, దాని ప్రభావం తగ్గించడానికి తన ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాల గురించి చెప్తాడని భావించారా పత్రికావిలేకరులు. కాని అక్కడాయన అనుకోకుండా తెలంగాణా ప్రస్తావనకు ప్రాధాన్యత ఇచ్చాడు. సోనియా ఏమైనా మహాసామ్రాజ్ఞా? తన ఇష్టం వచ్చినట్లు నిర్ణయాలు తీసుకోవడానికని వెటకారమాడాడు. కాంగ్రెస్‌కు పూర్తి మెజార్టీ వచ్చినప్పుడు తెలంగాణా సంగతి చూసుకొందాంలెమ్మని తేలికగా తీసిపడేశాడు.

తెలంగాణా ఎంత సున్నితమైన సమస్యో ఆయనకు తెలుసు. వీరప్ప మొయిలీ ఎస్సార్సీ అనే మాట తూలినందుకే రాష్ట్రం మొత్తం అగ్గిబుగ్గైపోయింది. తన మాటలు తానే వెనక్కు తీసుకోక తప్పలేదు మొయిలీకి. అటువంటప్పుడు అసలు తెలంగాణా రాదు పొమ్మని తాను చేసే ప్రకటన నుంచి పుట్టే దావానలం ఎంత భీకరంగా వుంటుందో అంచనా వేసుకోలేని అమాయకుడా ముఖ్యమంత్రి? అయినా, అంత మాట అన్నాడు అంటే, ఆయన గ్రహచారం బాగోలేకపోయి వుండాలి; లేదా స్పష్టమైన రాజకీయ వ్యూహం మనసులో పెట్టుకొనే మాట వదలి వుండాలి.

కారణం ఏదైనా ఆ చిన్నమాట

తరువ 4వ పేజీలో

లోపలి పేజీల్లో...

- వివేకా కోసం రొట్టె పట్టిన భానుశ్రీ ... 3వ పేజీలో
- పెద్దాస్పత్రిలో లక్ష్మయ్య జల్సా! ... 3వ పేజీలో
- రొట్టెల పండుగకు 60ఏళ్లు. ... 5వ పేజీలో
- సిపిఎం, సిపిఐల మధ్య చిచ్చు. ... 6వ పేజీలో
- ధూం... ధామ్‌గా బిసిగర్జన. ... 7వ పేజీలో
- నెల్లూరు మార్కెట్‌లో చైనా సెల్. ... 8వ పేజీలో
- సినిమా హాళ్ల దోపిడీ. ... 9వ పేజీలో
- చేపలు దొరకడం లేదు. ... 9వ పేజీలో
- వీధిలైట్ల కుంభకోణం. ... 11వ పేజీలో
- 'కృష్ణ'ను చూడొచ్చు. ... 11వ పేజీలో

భారతదేశంలో కెల్లా అతి తక్కువ ధర గ్యారంటీ!

నాజ్ బంగారం ప్రపంచములో ఎక్కడైనా మార్చుకునే గ్యారంటీ — 100% సర్టిఫైడ్ 916KDM హాల్‌మార్క్ ఆభరణములు



నాజ్ డైమండ్స్ 5c's అంటే కట్, కలర్, క్లారిటి, క్యారెట్, క్రెడిబిలిటి కలిగినటువంటి IGI BELGIUM గ్యారంటీ కార్డుతో అందివ్వబడుతుంది. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన డిబియర్స్ (DTC Sight Holders) నుంచి నేరుగా దిగుమతి చేసుకోబడిన అంతర్జాతీయ స్థాయి నాణ్యత కలిగినటువంటి వజ్రాలు ఇండియన్ డైమండ్ ఇన్‌స్టిట్యూట్‌లో డిప్లమా పొందిన న్యూ ఆంధ్రా జ్యూయలరి డైరెక్టర్ అనితా జైన్ చే పరీక్షించబడి ఆ తరువాతనే ఆభరణములో పొదగబడుతుంది.

నాజ్ డైమండ్స్ 100% దోషము లేని వజ్రాలని నిరూపించబడినవి.

naj DIAMONDS
Designed & Concept by Anita Jain

న్యూ ఆంధ్రా జ్యూయలరి

మండపాలవీధి, మండపం ఎదురుగా, నెల్లూరు. ఫోన్స్ 2331123, 2331323, 2302073 www.najjewellery.com

# పవన్ కళ్యాణ్‌ను కలసిన ఆనం బ్రదర్స్!

చిరంజీవి పార్టీ పెట్టడం ఖాయం అన్న వార్తలు వచ్చేకొద్దీ రాజకీయ వాదులలో తొందర పెరిగి పోతున్నది. బస్సులో సీటు కోసం కిటికీలో నుంచి చేతిరుమాలు విసిరేసి రిజర్వ్ చేసుకున్న చందంగా ఏదో ఒక రూపంలో ఆ పుట్టబోయే పార్టీలో తమ స్థానం పదిలం చేసుకోవాలని ఆరాటపడి పోతున్నారు. అయితే ఎవరికీ బహిరంగంగా ఆమాట చెప్పే గుండె ధైర్యం లేదు. పొరపాటున చిరంజీవి పార్టీ పట్ల తమ ఆసక్తి బయటకు పొక్కితే, ఆ తర్వాత అసలాయన పార్టీ పెట్టకుండా ఎగనామం పెడితే, తాము రెండింటికీ చెడ్డ రేవళ్ళుగా మిగిలి పోతామనే భయమే అందుకు కారణం. దాని వల్లనే తెలుగుదేశం, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు పలువురు చాటుమాటుగా, దొంగలవలె రహస్యంగా చిరంజీవి సంబంధీకులతో మంతనాలాడడానికి ప్రయత్నిస్తున్నారు.

చిరంజీవి పార్టీలో చేరే వారు రెండు రకాలు – ఈ రెండు పార్టీలలో ఎప్పటికీ తమకు ఎమ్మెల్యే టిక్కెట్ దక్కదు అనే దిగులువున్న వారు మొదటి రకం. రెండు పార్టీలలోనూ ఆ కోవకు చెందిన వారు చాలా మందే వున్నారు. వారికి ఎమ్మెల్యేలతో సమానంగా నియోజక వర్గాలలో పరిచయాలు, అనుచరగణం వుంటాయి. రాజకీయ అనుభవం వుంటుంది. రియల్ ఎస్టేట్ పుణ్యమాఅని ఈ మధ్య డబ్బు, దస్కం కూడా జమకూడి వుంటుంది. కానీ నియోజకవర్గానికి ఒక్కడే ఎమ్మెల్యే కాబట్టి, ఒకసారి టిక్కెట్ పొందిన వారు గెలిచినా, ఓడినా తమ జీవిత కాలం అది తమ జన్మహక్కు అని భావిస్తారు కాబట్టి, మరొకరు ఎదిగే అవకాశం లేదు. ఇటువంటి వారికి కొత్త పార్టీలు అమృతోపమానం. అంతా కొత్త కాబట్టి, మొదట ఎవరు టిక్కెట్ తెచ్చుకోగలిగితే వారే అదృష్టవంతులౌతారు.

ఎమ్మెల్యేలుగా గెలిచినా తమకు పదవి రాదు అనే నిరాశతో కాగిపోయే వారు రెండవ రకం. కాంగ్రెస్‌లో ఆనం, నేదురుమల్లి; తెలుగుదేశంలో సోమిరెడ్డికి తప్ప మరొకరికి మంత్రిత్వం వచ్చే అవకాశం లేదు కదా? ఆ రెండు పార్టీలలో వారికంటే సమర్థులు, సీనియర్లు, అర్హతలన్నీ వున్నవారు చాలా మందే వున్నారు. ఎన్నిసార్లు గెలిచినా ఎమ్మెల్యేగా వుండి పోవలసిందే తప్ప, మంత్రి అయ్యే అదృష్టం దక్కదన్న దిగులు చాలా మందిలో వుంది.

ఈ రెండు కోవలకు చెందిన వారు చాలా మంది చిరంజీవితో సంబంధాలు కలపడానికి తంటాలు పడుతున్నారు. నిజానికి ఈరోజు వరకు చిరంజీవి ఎవరితోనూ రాజకీయాలు మాట్లాడలేదు; ఏ జిల్లా నుంచి ఎవరినీ ఆ ఉద్దేశంతో కలవలేదు. రాజకీయ కోరికలున్న వారందరికీ నాగబాబు, అల్లు అరవింద్, పవన్‌కళ్యాణ్ వంటి వారే దిక్కౌతున్నారు.

పవన్ కళ్యాణ్, నాగబాబులతో నెల్లూరీయులకు చాలా మందికి పరిచయం, స్నేహితం ఉన్నాయి. చిన్న వయస్సులో వారిద్దరూ ఇక్కడే చదవడం, కరాటే వంటి వాటిలో ఇక్కడే శిక్షణ పొందడం, బంధుత్వాలు కలిగి వుండడం తదితర కారణాల వల్ల వారికి నెల్లూరీయులతో పరిచయాలేర్పడ్డాయి. వారి తండ్రి కొణిదల వెంకటరావు ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్‌గా ఉన్నప్పుడు ఇక్కడి

> **భానుశ్రీని ఏకంగా ఎమ్మెల్యే చేయాలన్న ఆలోచన వివేకా చేస్తుండడంతో ఆనం కుటుంబంలో మంటలు రేగాయి. జయ, విజయలను పవన్ కళ్యాణ్ గడప తొక్కించాయి.**

వ్యాపారులు, పత్రికా విలేఖరులతో చాలా చనువుగా వుండే వాడు. ఆయన కుమార్తెలకు కూడా నెల్లూరు పరిచయాలున్నాయి. వీటన్నింటినీ వెతికి బయటకు తీస్తున్నారు రాజకీయ వాదులు.

ఈ జాబితాలో ఆనం సోదరులు సైతం చేరారన్నది తాజా వార్త. ఆనం కుటుంబంలో రాజకీయ ఆధిక్య పోరాటం నడవడం అనాది నుంచి వస్తున్న ఆచారం. ఆనం వెంకటరెడ్డి, ఆనం సంజీవరెడ్డిల మధ్య చాలా కాలం నడిచిందది. ఒక దశలో ఈ ఇంటి మీద కాకి ఆ ఇంటి మీద వాలితే కాళ్ళి చంపేస్తారన్నంత స్థాయికి కూడా చేరింది. ఒకరికి తెలియకుండా మరొకరిని కలవడానికి నానాయాతన పడే వారు అనుచరులు. వివేకానందరెడ్డి, భక్తవత్సలరెడ్డిల మధ్య కొంతకాలం పరిమిత స్థాయిలో నడిచింది. భక్తవత్సలరెడ్డి బోలా మనిషి కాబట్టి, పదవుల మీద ఎన్నడూ ఆశలేని వాడు కాబట్టి, తన మీద వివేకా కష్టం పెట్టుకొంటున్నాడని తెలిసి కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షతను స్వచ్ఛందంగానే వదులుకున్నాడు. విఆర్ కాలేజి పెత్తనాన్ని తన నుంచి బలవంతంగా పెరుక్కొంటున్నా సహించాడు.

అయితే వివేకా అంత సరసుడు కాడు. ఎన్టీఆర్ హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో తనకు ఛైర్మెన్ టిక్కెట్ ఇప్పించనందుకు అప్పటికే మంత్రిగా వుండిన తమ్ముడు ఆనం రామనారాయణరెడ్డికి బ్రతికుండగానే నరకం చూపించాడు. అలగడం, ఆగం చేయడం, వస్తువులు విరగ కొట్టడం, ఆత్మహత్య చేసుకొంటానని బెదిరించడం, ఆడపిల్ల కంటే హీనంగా ఎన్నవలు పెట్టి ఏడవడం వంటి పనులన్నీ చేసి రామనారాయణరెడ్డికి సుఖమన్నది లేకుండా చేశాడా రోజులలో. కుటుంబం నుంచి సరైన మద్దతు లేనందువల్లనే తెలుగు దేశంలో తన సీనియారిటీ, గౌరవాలను వదులుకొని, అనామకంగా కాంగ్రెస్‌లోకి వచ్చి చేరాడు రామనారాయణ. అదంతా గత చరిత్ర.

ఇప్పుడు ఆనం కుటుంబంలో ఇద్దరు ఎమ్మెల్యేలున్నారు. వారికి ఇద్దరు కవల సోదరులు. వారికి కూడా రాజకీయ ఆశలున్నాయి. అయితే అవకాశం లేదు. ఒక తమ్ముడు కార్పొరేటర్ పదవితో, మరొక తమ్ముడు నరసింహాలు కొండ దేవస్థానంతో సంతృప్తి పడవలసి వస్తున్నది. కోఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికలప్పుడు ఒకసారి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ గిరికోసం ఒకసారి, ఎమ్మెల్సీ పదవి కోసం చివరిసారి ఆశ పడ్డారు వీరు. కానీ ఇప్పటికే ఇద్దరున్న ఇంట్లో మరొక పదవి ఎట్లా అనే కారణంతో వారి ఆశలకు ఎప్పటికప్పుడు అడ్డాలు పడుతున్నాయి.

ఇటీవల కొంత కాలంగా వివేకానందరెడ్డి ప్రాధాన్యతలూ మారిపోయాయి. పూర్వం మురుగు కాలువల సంఘం పదవి వచ్చినా తన ఇంట్లోనే వుండాలని కోరుకొనేవాడాయన. ఇప్పుడు తనకెంతో ప్రియమైన భానుశ్రీని పెద్దపదవిలో చూడాలనే ఏకైక జీవితాశయంతో బ్రతుకుతున్నాడని చెప్తున్నారు. ఆమెను మేయర్ కుర్చీలో కూర్చోబెట్టి చూసి సంతోషించాలని చాలా ప్రయత్నం చేశాడు. ఆదాల ప్రభాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి ఆ ముచ్చట

కొరవ 14వ పేజీలో

## అసలుకే ఎసరు?

మొదటి పేజీ కొరవ

కాంగ్రెస్ పార్టీ కొంపను కొల్లేరుగా మార్చింది. ఎన్ని సవాళ్ళు ఎదురైనా ఈ మూడున్నరేళ్ళుగా పార్టీలో, ప్రభుత్వంలో ఎదురులేని మొనగాడి వలే బ్రతికాడు వైఎస్. పిజెఆర్, మర్రి శశిధర్‌రెడ్డి తప్ప మరొకరు ఆయన్ను వేలెత్తి చూపే సాహసం చేయలేదు. వారిద్దరినీ అధిష్టానం చేత అణగదొక్కాడు. అసమ్మతి అనే వూసు తలెత్తకుండా కట్టడి చేశాడు. కానీ ఇప్పుడు ఒక్కసారిగా ఆ కట్టలన్నీ తెంచుకున్నాయి. కురువృద్ధుడైన కాకా వెంకటస్వామి నుంచి, పిల్లకాకి అనదగిన మధుయాష్కీగౌడ్ వరకు ఎవరెవరో నోళ్ళు తెరుస్తున్నారు. ముఖ్యమంత్రిని నిలదీస్తున్నారు. తప్పు చేశావు, ప్రక్కకు తప్పుకోమంటున్నారు. భూములు అమ్మడానికి లేదని హెచ్చరికలు చేస్తున్నారు. అవినీతి మనోవేగంతో పయనిస్తున్నదని నిందిస్తున్నారు. జలయజ్ఞాన్ని అపహాస్యం చేస్తున్నారు. ముఖ్యమంత్రిని తెలంగాణా ద్రోహిగా ముద్ర వేస్తున్నారు. ఉక్కు పిడికిలిలో బిగపట్టి వుండిన పార్టీ పెత్తనం, మంచు ముద్దవలె కరిగి నీరై చేజారిపోవడం ముఖ్యమంత్రి వూహించని పరిణామం.

ఇది అధిష్టానానికి కూడా సంకటమే. ఎన్నికల సంవత్సరంలో పార్టీ కుక్క చింపిన విస్తరైతే ఆ నష్టం రాష్ట్రానికి పరిమితం కాదు. ఢిల్లీని కూడా దెబ్బ తీస్తుంది. ఆంధ్ర నుంచి గత ఎన్నికలలో 29 మంది కాంగ్రెస్ ఎమ్పీలు, ఏడుగురు మిత్రపక్షాల వాళ్ళ గెల్చారు. ఆ సీట్లు గల్లంతైతే, కేంద్రంలో మళ్లీ ప్రభుత్వ స్థాపన కూడా గోవిందే! అందువల్లే ఢిల్లీ పెద్దలు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల పట్ల ఉలిక్కిపడ్డారు. అసమ్మతిని ఆమడ దూరంలో పెట్టి, ముఖ్యమంత్రి మీద పితూరీలు చెప్పేవారిని పురుగులు వలె చూస్తూ ఈసడిస్తూ వచ్చిన ఏఐసిసి నేతలు, తమ పద్ధతి మార్చుకున్నారు. వైఎస్ మీద అలిగి ఆగ్రహం వ్యక్తం చేసిన కాకా వెంకటస్వామి ఇంటికి స్వయంగా వెళ్లి బ్రతిమలాడాడు వీరప్పమొయిలీ. తతిమా తెలంగాణా విమర్శకులందర్నీ తన ఇంటికి పిల్చి, విందు యిచ్చి, సోనియమ్మతో అపాయింట్‌మెంట్ ఇప్పిస్తా, అప్పటివరకు ఏమి మాట్లాడకండి ప్లీజ్ అని బ్రతిమలాడుకున్నాడు. మరొకప్రక్క ముఖ్యమంత్రికి అనుకూలంగా ప్రకటనలు చేస్తున్న మంత్రులను నోరు మూసుకోమని హెచ్చరిక చేశాడు. ఢిల్లీలో పరిస్థితి ఎంతగా మారిపోయిందో వీరప్ప మొయిలీ తీరులోని మార్పు చూసే అర్థం చేసుకోవచ్చు.

అయితే తెలంగాణావాదులు ఈ బుజ్జగింపులకు లొంగే సూచన కన్పించడం లేదు. వారిలో ఒక విధమైన తెగింపు వచ్చేసింది. తెలంగాణా ఇస్తామని స్పష్టంగా ప్రకటించకుంటే రేపటి ఎన్నికలలో తెలంగాణాలో తమకు పుట్టగతులుండవన్నది వారి అంచనా. ముఖ్యమంత్రికి తమకు ఏ పదవీ ఇవ్వలేదు; ఆయన్ను కనిపెట్టుకొని వుంటే రేపటి ఎన్నికలలో గెలిచే అవకాశం కన్పించదం లేదు. ఇంకెందుకు వుండాలి ఈ పార్టీలో అన్నది వారి ఆలోచన. మీరు కాంగ్రెస్‌ను వదలి వచ్చేయండి, మీ మీ స్థానాలలో నేను టిక్కెట్లు ఇస్తాను అని ఆశపెడుతున్నాడు టిఆర్ఎస్ అధినేత కెసిఆర్. గోరీ దగ్గర నక్కవలె కాచుకొని వున్నాడాయన. తన పార్టీ ఎమ్మెల్యేలను టోకున కొనుగోలు చేసి, తనను భ్రష్టు పట్టించిన వైఎస్‌కు బుద్ధి చెప్పడానికి ఇదే అదనని ఆయన భావన. కాంగ్రెస్ నుంచి 10 లేదా 15 మంది సీనియర్ నేతలను బయటకు రప్పిస్తే, కుక్కకాటుకు చెప్పుదెబ్బ కొట్టినట్లవుతుందని భావిస్తున్నాడు. అందువల్లే కాకా నుంచి సర్వే సత్యనారాయణ వరకు అందరినీ రెచ్చగొడుతున్నాడు.

తెలంగాణాలో 17 ఎమ్పీ స్థానాలున్నాయి. వాటిని వదలు కోవడం కాంగ్రెస్ అధిష్టానానికి ఇష్టం లేదు. తెలంగాణాలో పార్టీ ఓడిపోతుందన్న ప్రచారం బలపడితే, ఆంధ్రలో కూడా ఓట్లు రాలక పోవచ్చు. ఆ ప్రమాదం నివారించాలంటే తెలంగాణా ఇచ్చి తీరాలి; అందుకు వైఎస్ అన్ని విధాల విముఖుడు. అవసరమైతే ఆయన్ను బలి చేసి అయినా, పార్టీని బ్రతికించుకోవాలన్న ఆలోచన అధిష్టానంలో ప్రబలుతున్నదన్న వార్తలొస్తున్నాయి. మామూలు పరిస్థితులలో వైఎస్ మహాబలవంతుడు. 90 శాతం మంది ఎమ్మెల్యేలు ఆయన వెన్నంటి వున్నారు. కదిలిస్తే తిరగబడే ప్రమాదం వుంది. అయితే తెలంగాణా చీకాకుతో ఒక్కసారిగా వైఎస్ బలం నిర్వీర్యమైపోతున్నది. అధిష్టానం ఆయన పట్ల దయ కోల్పోయిందని అనుమానం వస్తే, 90 శాతంలో 90 శాతం మంది చల్లగా ప్రక్కకు జారుకునే పరిస్థితులు కన్పిస్తున్నాయి. అది కాంగ్రెస్ సంస్కృతి.

మొత్తం మీద చిన్న మాటతో అస లుకే ఎసరు తెచ్చుకున్నాడు ముఖ్యమంత్రి. ఈ పరిణామాల వల్ల ఆయన పదవి పోకపోవచ్చు. క్రిందా మీద పడి నిలబెట్టుకోవచ్చు. ఆయన్ను మారిస్తే కొత్తగా పెట్టడానికి ప్రత్యామ్నాయ నాయకత్వం లేదు కాబట్టి, ఆయన్నే ఎన్నికల వరకు కొనసాగించక తప్పక పోవచ్చు. కానీ ముఖ్యమంత్రిగా ఆయన ప్రతిష్ట మాత్రం మసకబారిపోయింది. నాయకత్వ పటిమ పదులైపోయింది. కంటి చూపుతో భయపెట్టే పెద్దరికం మాయమైపోయింది. అది ఆయన స్వయం కృతాపరాధం.



# ఎన్టీఆర్ తెలుగు తేజం



నెల్లూరు నర్తకి సెంటర్‌లో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి సభలో మాట్లాడుతున్న చంద్రమోహన్‌రెడ్డి. ప్రక్కన తాతానాగేశ్వరరావు, ఉక్కాల రాజేశ్వరమ్మ, మున్వర్, రమేష్‌రెడ్డి, కెవిఎస్.నాయుడు, అనూరాధ తదితరులున్నారు.

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 18న నర్తకి సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించను వచ్చిన తెలుగు తమ్ముళ్లను బిజెపి అగ్ర నాయకుడు వెంకయ్యనాయుడు ఆశ్చర్యపరిచారు. ఆయన ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేయను రావడంతో ఒక్కసారి అక్కడున్న టిడిపి నేతలు ఆశ్చర్యపోయారు. అక్కడేవున్న రమేష్ రెడ్డి ఆనందానికి అవధులు లేవు. తెలుగు ప్రజల కీర్తిని ఖండ ఖండాంతరాలకు

**నెల్లూరులో నివాళులర్పించిన వెంకయ్యనాయుడు**

వ్యాపింపజేసిన నేత ఎన్టీఆర్ అని వెంకయ్యనాయుడు ఘన నివాళులు అర్పించారు. పార్టీలకు అతీతంగా ఎన్టీఆర్‌కు అంజలి ఘటించాలని కోరారు. నాదెండ్ల భాస్కరరావు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి గద్దె దింపినపుడు ఎన్టీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయడంలో వెంకయ్యనాయుడు ఎంతటి ప్రధాన పాత్ర పోషించాడో, అప్పటి నుంచి ఎంత పేరు సంపాదించాడో అక్కడున్న వారు ఒక్కసారి గుర్తుకుతెచ్చుకొని ఎంతైనా పాత అనుబంధం అని వ్యాఖ్యానించుకోవడం జరిగింది.



## ధూం... ధామ్‌గా తెలుగు బిసిగర్జన!

తెలుగుదేశం పార్టీ బిసి గర్జన సదస్సు 21వ తేదీ నెల్లూరు పురమందిరంలో ధూం... ధామ్‌గా జరిగింది. జిల్లా వ్యాప్తంగా బిసిలందరిని ఈ సదస్సుకు తీసుకొనివచ్చి విజయవంతం చేసేందుకు తెలుగుదేశం పార్టీ బిసి నాయకులు ఎంతో కష్టపడ్డారు. సదస్సు ప్రారంభానికి ముందు నెల్లూరు నగరంలో స్కూటర్లు, ఆటోల ర్యాలీతో దడ బడలు సృష్టించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి బిసిలందరిని సమీకరించి నెల్లూరుకు తీసుకొని రావడంతో వాహనాలతో నగరం కిటకిట లాడింది. ఎప్పుడూ చేసే ర్యాలీలకు భిన్నంగా

**ఆకట్టుకున్న చేతివృత్తుల శకటాలు**

టిడిపి నాయకులు వివిధ చేతివృత్తుల వారితో శకటాలను ఏర్పాటు చేయడం

తరువాయి 14వ పేజీలో


## తృతీయ వర్ధంతి



శ్రీమతి కోడూరు యశోదమ్మ గారు

మరణం : 25-01-2005

మంచికి మారుపేరుగానిలచి, అందరికీ అప్యాయతానురాగాలు పంచిపెట్టి మా అభివృద్ధికి కారకురాలైన మా తల్లి

శ్రీమతి కోడూరు యశోదమ్మ గారి

తృతీయ వర్ధంతి 25-01-2008 సందర్భంగా వారిని స్మరించుకొంటూ...

కుమారుడు: **కోడూరు వెంకట రాఘవరెడ్డి**
మాజీ చైర్మన్, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం,
మాజీ కౌన్సిలర్, నెల్లూరు.

కోడలు: **సునందమ్మ**
మాజీ కౌన్సిలర్

మనుమడు - కోడూరు దిలీప్ కుమార్‌రెడ్డి
మనుమరాలు - శ్రీలత - ఈశ్వరవాక శ్రీనివాస్‌రెడ్డి
మునిమనుమరాళ్ళు - సాయివైష్ణవి, సాయిశృతి



## సంస్మరణ



మా కొడుకు - కోడలు

**పెరుమారెడ్డి విద్యాకర్‌రెడ్డి - లలిత**

కృషినగర్, ముత్తుకూరు రోడ్డు

పరమపదించి 27.01.2008 తేది నాటికి పన్నెండు సంవత్సరాలు నిండుతాయి.

**12వ వర్ధంతి**

మీ జ్ఞాపకాలతో... ఆశీస్సులతో ముందుకు సాగుతూ...

తల్లిదండ్రులు: పెరుమారెడ్డి భోగేంద్రరెడ్డి - వజ్రావతమ్మ

కుమారుడు - కోడలు: పెరుమారెడ్డి గగన్‌రెడ్డి - అనురాధ

మనుమరాలు : విద్యాశ్రీ

# ఆకర్షిస్తున్న చైనా సెల్‌ఫోన్లు!

సమాచార రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకొన్నాయి. గతంలో ఎక్కడో ఒకటి, రెండు చోట్ల ఒకరిద్దరికి మాత్రమే ఫోన్లు వుండేవి. పోస్టాఫీసుల్లో వుండే ఫోన్ల ద్వారా సమాచారాన్ని చేరవేసుకోవడం జరిగేది. ల్యాండ్ ఫోన్లు





వున్నాయి అంటే వ్యక్తులు సమాజంలో ఆర్థికంగా ఉన్నత కుటుంబాలకు చెందిన వారై వుండే వారన్నది ఒక ప్రచారం. రాను రాను కమ్యూనికేషన్ల రంగంలో చోటుచేసుకొన్న మార్పులు, సంభవించిన పెనుసంఘటనల వల్ల ప్రభుత్వం తీసుకొన్న చర్యల వల్ల ఫోన్ సౌకర్యం విస్తృతంగా అందుబాటులోకి రావడం, పెద్ద పెద్ద నగరాల నుంచి మారు మూల గ్రామాల వరకు అన్ని చోట్ల, అందరికి ఫోన్ సదుపాయాన్ని అందుబాటులోకి వచ్చింది. ల్యాండ్ ఫోన్‌లు రాజ్యమేలుతున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా సెల్‌ఫోన్‌లు వచ్చి కొత్త మార్పుకు శ్రీకారం చుట్టాయి. సెల్‌ఫోన్‌ల రాకతో సమాచార రంగంలో విప్లవాత్మక మార్పులు జరిగాయి. ఎక్కడ నుంచి ఎక్కడికైనా తీసుకెళ్లడంతోపాటు దేశ విదేశాలలో వున్న వారితో సైతం మాట్లాడే సౌకర్యం, మెసెజ్‌లు పంపే సౌలభ్యం వుండటంతో ప్రతి ఒక్కరు సెల్‌ఫోన్‌లను వినియోగించడం సర్వసాధారణం అయింది. దానికి తోడు పెద్ద పెద్ద పేరొందిన సెల్‌ఫోన్ కంపెనీలు తయారు చేసే సెల్‌ఫోన్‌లలో కెమెరా, వీడియో, ఎంపి3 తదితర సౌకర్యాలను అందుబాటులోకి తెచ్చాయి. ఆయా ఫోన్లలో వుండే సదుపాయాలను, కంపెనీలను బట్టి వేలాది రూపాయల ధర పలుకుతున్నాయి. ఈ పరిస్థితులలో మార్కెట్‌లో వచ్చిన చైనా సెల్‌ఫోన్‌లు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. చూసేందుకు ముచ్చటగా, ఆకర్షణీయంగా వుండడంతోపాటు పెద్ద కంపెనీల సెల్‌ఫోన్లకు ఏ మాత్రం తీసిపోని రీతిలో అన్ని సౌకర్యాలు చైనా సెల్ ఫోన్లలో వుంటుండడంతో సెల్‌ఫోన్ వినియోగదారులు చైనా సెల్‌ఫోన్లను వినియోగించేందుకు మొగ్గు చూపుతుండడంతో నగరంలో పలు దుకాణాలలో చైనా సెల్‌ఫోన్లు దొరుకుతున్నాయి. కెమెరా, వీడియో రికార్డింగ్, ఆడియో రికార్డింగ్, మల్టీమీడియా, ఎంపి3 సౌకర్యం ఈ చైనా సెల్‌ఫోన్లలో వున్నాయి. వీటితోపాటు బ్లూటూత్ సదుపాయం, టార్చ్‌లైట్, రెండు సిమ్ కార్డులు వినియోగించే సౌలభ్యం వుండటం ఈ చైనా సెల్‌ఫోన్ల ప్రత్యేకత. ఐఫోన్, స్లైడ్‌ఫోన్ తదితర మోడల్స్‌లో దొరికే చైనా సెల్‌ఫోన్లు మూడు వేల రూపాయల నుంచి పదివేల రూపాయల వరకు వివిధ ధరల్లో దొరుకుతున్నాయి.

# యువత చూపంతా గాంధీ వాచీలపైనే!

ఆగకుండా పరిగెత్తేది కాలం. గడిచిపోయే కాలంలో ప్రతిక్షణం విలువైనది, తిరిగి రానిది. అటువంటి కాలాన్ని తెలిపేదే గడియారం. విలువైన సమయాన్ని సూచించే గడియారాలు విలువైనవేనని చెప్పొచ్చు. అలాంటి గడియారాలు ఎన్నో వెరైటీలలో, కొత్త కొత్త మోడల్స్ తయారవుతున్నాయి. చేతికి పెట్టుకొనే వాచీలైతే కోకొల్లలుగా వస్తున్నాయి. ఒక దాన్ని మించినట్లు మరొకటి వుంటూ వాచీలను పెట్టుకొనే వారిని ఆకర్షించేలా విభిన్న రకాల్లో దొరుకుతున్నాయి. పెద్దపెద్ద కంపెనీలు, పేరొందిన వాచీలను పెట్టుకోవడంతోపాటు తమాషాగా వుండే, చూడగానే ఆకట్టుకొనేలా వుండే వాచీలను ధరించడం ఇటీవల కాలంలో ఫ్యాషన్‌గా మారింది. చిన్నచిన్న వాచీల స్థానంలో పెద్ద డయల్ వుండే వాచీలు, స్పోర్ట్స్ వాచీలు ఇలా రకరకాల రిస్టు వాచీలు కుప్పలు తెప్పలు. చైన్ కలిగి వుండే వాచీలు, రబ్బర్, ప్లాస్టిక్ మెటీరియల్‌తో చేసిన వాచీలు పలు రంగుల్లో, డిజైన్లలో అందుబాటులో వున్నాయి. నలుచదరంగా వుండే వాచీలు, గుండ్రని ఆకారంలో వుండే వాచీలు అనేకం వుంటున్నాయి. వీటన్నింటిలోనూ ఇటీవల కాలంలో యువతను విశేషంగా ఆకర్షిస్తున్న గడియారం గాంధీ గడియారం అనే చెప్పాలి. మహాత్మా గాంధీ ధరించిన గడియారాన్ని పోలినట్లుగా వుండే ఈ వాచీని చేతికి పెట్టుకొనే అవకాశం వుండదు. గాంధీతాత పెట్టుకొన్నట్లే నడుముకి తగిలించుకోవాలి. గుండ్రంగా పెద్దదిగా వుండే ఈ వాచీకి అదనంగా చైన్ వుండి దీనిని పెట్టుకొనేందుకు లెదర్‌పౌచ్ వుంటుంది. ఇటీవల కాలంలో గాంధీగిరి మీద సినిమాలు రావడంతో యువత గాంధీమార్గాన్ని అనుసరిస్తున్నారు. ఈ



సందర్భంగా గాంధీ వాచీలంటూ మార్కెట్‌లోకి వచ్చిన ఈ గడియారాలకు మంచి క్రేజ్ వచ్చింది. రెండువందల నుంచి నాలుగు వందల రూపాయల్లో గాంధీ వాచీలు దొరుకుతుండగా, స్పోర్ట్స్ వాచీలు, పెద్ద వాచీలు నూట యాభై రూపాయల నుంచి దొరుకుతున్నాయి.





ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా "సమయ్" అలారం టైమ్ పీస్ అందిస్తున్నాము.

1-12-2007 నుండి 31-3-2008 మధ్య
సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక


# ఎడ్యుకేషనల్ గేమ్స్‌తో సులువుగా విద్య!

జీవితంలో వున్నత స్థితికి చేర్చేది, ఉన్నతస్థానాల్లో కూర్చోబెట్టగల్గేది చదువే. విద్య ద్వారానే అనుకున్న లక్ష్యాలను సాధించగలం. నేడు విద్యకు ప్రథమ స్థానముంది. ధనవంతుల నుంచి పేద వారి వరకు ప్రతి ఒక్కరు తమ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఎంత శ్రమకైనా ఓర్చి తమ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటవేస్తున్నారు. అంతటి ప్రాధాన్యం గల చదువు నేర్చుకొనేందుకు ప్రభుత్వ పాఠశాలలతోపాటు, ప్రైవేటు పాఠశాలలు, కాన్వెంట్లు వెలుస్తున్నాయి. ఇంగ్లీషు మీడియంలో చదివే విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వుంది. ఈ పరిస్థితుల్లో చదువు చెప్పే పద్ధతులలోనూ అనేక మార్పులు వచ్చాయి. గతంలో మాదిరిగా పలకా, బలపం చేతపట్టి అఆలు, ఎబిసిడిలు నేర్చుకోవడం అనేది పాత పద్ధతి అయింది. వ్రాయడం, పలకడం, బట్టీ పట్టడం లాంటివి లేకుండా పోయాయి. విద్యార్థులు పాఠశాలకు సంతోషంగా, చిరునవ్వులతో వచ్చేలా, శ్రద్ధగా పాఠాలు నేర్చుకొనేందుకు విద్యావంతులు కొత్త కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారు. స్కూళ్ళకు రానని మొండికేసే విద్యార్థులు వుండడంతో కొత్తగా ఆటపాటలతో కూడిన విద్యావిధానాన్ని తీసుకొని వచ్చారు. దీని ప్రకారం పిల్లలు ఆడుతూ, పాడుతూ అక్షరాలను, అంకెలను, పదాలను నేర్చుకోవడం, వ్రాయడం అన్నది ప్రధానాంశం. దీనిని దృష్టిలో వుంచుకొని పలు కంపెనీలు ఎడ్యుకేషనల్ గేమ్స్ పేరుతో ఆంగ్ల అక్షరమాలను, అంకెలను, రంగులను విద్యార్థులు గుర్తుపట్టగలిగేలా వివిధ రకాల ఐటమ్స్‌ను తయారు చేస్తున్నాయి. అక్షరాలు, పదాలు ఆయా పదాలకు సంబంధించిన బొమ్మలను, నెంబర్లను గుర్తించడం ద్వారా విద్యార్థులు సులువుగా విద్య నేర్చుకోవచ్చున్నది వీటి




ఉద్దేశ్యం. ప్లేవే టెక్నిక్ కిట్స్, ఎడ్యుకేషనల్ కిట్స్, మై టీచర్ అంటూ రకరకాల పేర్లతో వీటిని అందిస్తున్నాయి. అక్షరాలు, అంకెలతోపాటు ఒక పదాన్ని, దాని స్పెల్లింగ్‌ను తీసుకోవడం, ఒక క్రమ పద్ధతిలో అమర్చేందుకు ఈ ఎడ్యుకేషనల్ కిట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్ కిట్‌లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.



## కోటిస్తే కాల్షీట్...



## తమిళంలో తమన్నా...



షారూఖ్ ఖాన్ సరసన దీపికాపదుకునే నటించిన 'ఓం శాంతి ఓం' చిత్రం విజంపైనే అందరూ మాట్లాడుకొంటున్నారు. ఈ చిత్రం దీపికా డిమాండ్ పెంచిందనాలి. దక్షిణాదిలో హీరోయిన్ల కొరత తీవ్రంగా వుంది. దీంతో అందరి దృష్టి దీపికపైనే పడింది. వరుస అవకాశాలతో ఆమె సతమతమై పోతూంది. కాస్త ఆచితూచి పాత్రలు ఎంచుకొందామంటే ఊపిరి సలప నివ్వడం లేదు. దీంతో తన పారితోషికాన్ని ఒక్కసారిగా చుక్కల్లో వుంచింది. అక్షరాల కోటి రూపాయలిస్తేనే కాల్షీట్లు అనే నిబంధన విధించింది. అయినా ఎక్కడా నిర్మాతలు వెనకడుగు వేయట్లేదు. దక్షిణాదిన రజనీకాంత్ కథానాయికగా శంకర్ రూపొందిస్తున్న 'రోబో' చిత్రంలో దీపిక నటించనుంది. తెలుగు నిర్మాతలు ఆమె కోసం ప్రయత్నిస్తున్నా ఎవరికీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు.

హ్యాపీడేస్ చిత్రంలో మధు పాత్రలో నటించిన తమన్నాకు మంచి గుర్తింపు వచ్చింది. తమిళంలో రెండు చిత్రాల్లో నటించే ఛాన్స్ దొరికింది. ఈ అవకాశాలకు ఎలా స్పందిస్తున్నారని తమన్నాను అడిగితే హ్యాపీడేస్‌లో మధుపాత్ర కోసం దర్శకుడు శేఖర్ కమ్ముల చాలా మంది తెలుగు అమ్మాయిలను చూశారు. కాని నేను పక్కింటి అమ్మాయిలా వుంటానని ఎంపిక చేశారు. తెలుగులో వెనువెంటనే అవకాశాలు రాకపోయినా తమిళంలో సూర్య సరసన ఎవిఎం సంస్థ నిర్మిస్తున్న చిత్రంలో నటిస్తున్నాను. నాకు హీరోయిన్ జ్యోతిక గారంటే ఇష్టం. ఆమె భర్త సరసన చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. జ్యోతిక మహానటి. అమాయకంగా ముఖం పెట్టి నటించమన్నా చేస్తుంది. రొమాంటిక్ లుక్ విసిరినా ఆమే. ఇక లకలకలక అంటూ భయపెట్టినా ఆమెకే చెల్లింది. సూర్య చిత్రం షూటింగ్ జ్యోతిక కబుర్లతోనే సరిపోతుందంది.

# తప్పటడుగులు వేశా!

తెలుగులో సినిమాలు లేకపోయినా తమిళంలో కాస్త బోల్డ్‌గా నటించిన బిల్లా చిత్రం నయనతారకు అక్కడ మరో రెండు మూడు చిత్రాల్లో నటించే అవకాశం తెచ్చిపెట్టింది. బిల్లా చిత్రంలో బికినీ డ్రస్‌లో కనపడ్డారు ఈ తరహా ఎక్స్‌పోజింగ్ కొనసాగిస్తారా అని ఇటీవల హైదరాబాద్ వచ్చిన నయనతారను అడిగాను. దీనికి సమాధానంగా అలాగని ఏమి లేదు. బిల్లాలో నా పాత్ర స్టైలిష్‌గా వుంటుంది. అందుకే ఎక్స్‌పోజింగ్ చేశాను. నేను ఓవర్‌నైట్ స్టార్‌నయ్యాను. కానీ నాకు వచ్చిన గౌరవాన్ని నిలుపుకోలేక పోయాను. నిజానికి నాకొచ్చిన పేరుకు నేనిప్పుడు ఇంకా గొప్ప స్థాయిలో వుండాల్సినదాన్ని. కాని మధ్యలో కొన్ని తప్పటడుగులు వేయడం వల్ల కొన్ని రకాల చిత్రాల్లో నటించడం వల్ల నాకొచ్చిన ఇమేజ్‌కు భంగం కలిగింది. దీంతోపాటు నా వ్యక్తిగత జీవితంలో జరిగిన సంఘటనలు తోడయ్యాయి. వెళ్తున్న దారిసరైనది కాదని తెలిసినా వెంటనే నిర్ణయాలు తీసుకోలేక పోవడం వల్ల కెరీర్ దెబ్బతినిపోయిందని బాధపడింది.



## బొద్దుగా అనుష్క

సూపర్ చిత్రం బాగా ఆడకపోయినా హీరోయిన్ అనుష్కను తెలుగు ప్రేక్షకులు మెచ్చారు. విక్రమార్కుడు చిత్రం అనుష్క సత్తాను చాటి చెప్పింది. లక్ష్యం చిత్రం బాగా ఆడడంతో అనుష్కకు డాన్, ఒక్కమగాడు చిత్రాల్లో పెద్ద హీరోలు నాగార్జున, బాలకృష్ణల సరసన నటించే ఛాన్స్ దొరికింది. గమనించి చూస్తే ఈ రెండు చిత్రాల్లో అనుష్క కాస్త వళ్లు చేసి కనిపించింది. గతంలో ఫిట్‌నెస్ ట్రైనర్ వద్ద శిక్షణ పొందిన అనుష్క ఇటీవల తన ఫిగర్ గూర్చి అస్సలు పట్టించుకోవడం లేదని ఫిల్మ్‌నగర్ వర్గాల కథనం. అనుష్క నటించిన స్వాగతం చిత్రం ఈ వారంలో విడుదలకానుంది. వెంకటేష్ తదుపరి చిత్రం 'చింతలకాయల రవి' లోనూ అనుష్కకు ఛాన్స్ దొరికింది. ఒక వైపు ఆమె సహ తారలైన నయనతార, త్రిష, భూమిక, ఛార్మిలు ఫిట్‌నెస్‌పై దృష్టి నిలిపి సన్నగా కనిపిస్తుంటే అనుష్క లావెక్కడం స్వయంకృతాపరాధమే నంటున్నారు. నెంబర్‌వన్ రేసులో దూసుకపోతున్న ఈ ముద్దుగుమ్మ కాస్త బొద్దుగుమ్మగా మారితే కిందికి జారి పడడం ఖాయం.

## సెక్సీ ఇమేజ్ వద్దు!

సెక్సీ ఇమేజ్ నుంచి బయటపడేందుకు మల్లికాషెరావత్ చేయని ప్రయత్నమే లేదు. ఒకప్పటి అందాల తార మధుబాలలా కనిపించేందుకు ఆమె ఉత్సాహం చూపుతోంది. "మొన్ గయే మెఘల్ – ఎ – ఆజామ్" చిత్రంలో ఆమె కామెడీ పాత్రను పోషిస్తోంది. ఈ సినిమా టైటిల్‌కు అలనాటి మొఘల్ – ఎ –అజామ్‌కు సంబంధం వున్నట్లే ఇందులో 'ప్యార్‌కియాతో డర్నాక్యా' పాట వుండడం విశేషం. ఈ పాటను డిఫరెంట్ ట్యూన్‌లో మళ్లీ కొత్తగా చిత్రీకరించనున్నారు. అయితే మల్లిక మిగతా చిత్రాల్లాగా ఇందులో ఆమె పొదుపు బట్టలతో కాకుండా మధుబాల వలే నిండైన దుస్తుల్లో కనిపిస్తుంది. ఈ పాటలో మధుబాలను మల్లిక మరిపిస్తుందా? లేదా? చూడాల్సిందే. ఇదిలా వుంటే ఇక నుంచి సెక్సీ ఇమేజ్‌కు దూరంగా వుండాలనే నిర్ణయాన్ని మల్లిక తీసుకుందట. కాని జనం ఆమె నిర్ణయాన్ని హర్షిస్తారా?



# రైతుల్లో వెల్లివిరిసిన ఉత్సాహం!

జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలు పండించి ఆదర్శ రైతులుగా నిలిచారు. జిల్లాలోని 21 మంది రైతులను వ్యవసాయ శాఖ ఆదర్శ రైతులుగా ఎంపిక చేసి 18వ తేది నెల్లూరు ఫీడర్స్ రోడ్డులోని వ్యవసాయ శాఖ జెడి కార్యక్రమంలో ప్రత్యేకంగా ఒక కార్యక్రమం ఏర్పాటుచేసి సన్మానించింది. వ్యవసాయశాఖ, దాని అనుబంధశాఖల ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమానికి కలెక్టర్ రవి చంద్ర, నెల్లూరు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అవార్డులు అందుకోను విచ్చేసిన పలువురు ఆదర్శ రైతులు ఏ విధంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి ఉత్తమ రైతులుగా నిలిచింది వివరించారు. వారి మాటలను దిగువనిస్తున్నాం. చదవండి.


రైతులకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం.

## శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి!

వరి పంట సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చు. రైతులు



వరిపంటకు సంబంధించిన సలహాలను వ్యవసాయ శాఖ అధికారులను కలిసి పొందాలి. ఎక్కువ శాతం పురుగు మందులు, రసాయనిక ఎరువులు వాడితే నష్టాలు సంభవించే ప్రమాదం వుంది. నేను రాష్ట్ర ఉత్తమ ఆదర్శ రైతుగా ఎంపిక కావడం మరువలేనిది.

*గంగపట్నం రవీంద్రరెడ్డి, ఓజిలి*

## ఉత్తమరైతుగా ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నాను!



జిల్లాలో ఉత్తమ రైతుగా నేను ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్నాను. వరి పంట సాగులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి వరి (ఎన్ఎల్ఆర్.34449) పంటను హెక్టారుకు 5110 కిలోల ధాన్యం దిగుబడి సాధించడం జరిగింది. వరిసాగును కేవలం నీటి పారుదల కాల్వల నుంచే తీసుకొని ఈ ఉత్పత్తి సాధించాను.

*దువ్వూరు సోమశేఖర్‌రెడ్డి, పేడూరు*

## గొర్రెల పెంపకం మంచి అనుభవం!



శాస్త్రీయ పద్ధతుల ద్వారా 100 పల్లా జాతి గొర్రెల పెంపకం చేపట్టడం జరిగింది. గొర్రెల పెంపకంకు సంబంధించి ఎప్పటికప్పుడు వైద్యపరీక్షలు చేయించాలి. పల్లా జాతికి చెందిన గొర్రెలను మందలో కాకుండా ప్రత్యేకంగా మేతకు తీసుకెళ్లాలి. గొర్రెల పెంపకంలో నన్ను ఆదర్శరైతుగా ఎంపిక చేయడం ఆనందంగా వుంది.

*శాఖమూరి వెంకటేశ్వర్లు, ఆత్మకూరు*

## బయోఫర్టిలైజర్స్ ఉపయోగించా!

వరిపైరు పండించడానికి బయోఫర్టిలైజర్స్, బయోపెస్టిసైడ్స్ వుపయోగించి ఒక హెక్టారుకు 8వేల కిలోలు



ధాన్యం పండించడం జరిగింది. నీటి పారుదల విషయంలో కూడా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది. పొదుపుగా నీటిని వాడడం ద్వారానే అధిక దిగుబడి సాధించాను. జిల్లాలో ఉత్తమ ఆదర్శరైతుగా ఎంపిక కావడం సంతోషంగా వుంది.

*దువ్వూరు శేషారెడ్డి, మల్లాం*


## రహదారులు నాగరికతకు చిహ్నం - ఇదే మేకపాటి ఉదయగిరికి చూపిన మార్గం








### ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమముల ప్రారంభోత్సవం

| తేది 25-01-2008 | తేది 26-01-2008 |
|---|---|
| 1. ఉదయం 10-00 గంటలకు R&B రోడ్డు నుండిసింగనపల్లి యల్లారెడ్డి కొట్టాల మీదుగా UB రోడ్డు వరకు తారురోడ్డు నిర్మాణం ప్రారంభోత్సవం. అంచనా విలువ : 57.50 లక్షలు. | 1. ఉదయం 10-00 గంటలకు చినమాచనూరు మర్రిపాడు వయా ఖాదర్ పూరు తారురోడ్డు ప్రారంభోత్సవం. అంచనా విలువ : 72.00 లక్షలు. |
| 2. ఉదయం 11-00 గంటలకు ఏనేపల్లి నుండి మిట్టపాళెం వరకు తారు రోడ్డు నిర్మాణం ప్రారంభోత్సవం. అంచనా విలువ : 21.17 లక్షలు. | 2. ఉదయం 11-00 గంటలకు కంవసముద్రం వెంకటాపురం తారురోడ్డు ప్రారంభోత్సవం. అంచనా విలువ : 97.00 లక్షలు. |
| 3. ఉదయం 11-30 గంటలకు D.D రోడ్డు నుండి పెద్దిగుండ్లపాడు మీదుగా ఉమ్మాయిపల్లి వరకు తారురోడ్డు నిర్మాణం శంకుస్థాపన. అంచనా విలువ : 143.4 లక్షలు. | 3. మధ్యాహం 12-00 గంటలకు కృష్ణారెడ్డిపల్లి నుండి R&B రోడ్డు వరకు వయా లింగమనేని పల్లె తారురోడ్డు ప్రారంభోత్సం. అంచనావిలువ : 27.00 లక్షలు. |
| 4. ఉదయం 12-00 గంటలకు కంవసముద్రం రోడ్డు నుండి బెడుసువల్లి హరిజనవాడ వరకు తారురోడ్డు నిర్మాణం ప్రారంభోత్సవం. అంచనా విలువ : 29.00 లక్షలు. | 4. మధ్యాహ్నం 1-00 గంటలకు ఉదయగిరి గండిపాళెం రోడ్డు నుండి మూసాయిపేట మీదుగా వీరారెడ్డిపల్లె వరకు తారురోడ్డు ప్రారంభోత్సవం. అంచనా : 25.00 లక్షలు. |


శ్రీ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి
శాసనసభ్యులు, ఉదయగిరి.

పై అభివృద్ధి కార్యక్రమములను ప్రజలకు అంకితం చేస్తున్న ఉదయగిరి శాసన సభ్యులు
శ్రీ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదములు.

ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06



# మంట అంటించారు

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం మొదలై ఆరేళ్లు నిండాయి. తన స్వంత రాజకీయ ఉనికి కోసం కె.చంద్రశేఖర్ రావు ప్రారంభించిన టిఆర్ఎస్ ఇన్నేళ్లుగా ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగిస్తూ వస్తున్నది. ఆయన చేపట్టే కార్యక్రమాలలో ఎక్కడా హింసకు అవకాశం ఇవ్వలేదు. ఎన్నికల ద్వారా, ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే వత్తిడి తేవడానికి ప్రయత్నిస్తున్నాడు. కానీ కాంగ్రెస్‌లోని తెలంగాణావాదులను అణిచి వేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ అనుసరిస్తున్న వ్యూహం ఒక్కసారిగా పరిస్థితిని వికటింపచేస్తున్నది. లగడపాటి రాజగోపాల్, మంత్రి మారెప్ప వంటి వారిని ఎగదోలుతున్నారాయన. వారికి తామేమి మాట్లాడుతున్నదో స్పృహ కూడా వుండడం లేదు. తెలంగాణా వాదులను రెచ్చగొట్టడం, గేలి చేయడం వారికొక వినోదంగా మారింది. దానం నాగేందర్ వంటి రాజకీయ వ్యాపారులు వీరితో జత కలుస్తున్నారు. ఫలితం, ఉద్రేకాలు పెరిగి పోవడం. ఉద్వేగాలు చోటు చేసుకోవడం.

తెలంగాణా జిల్లాలలో మంత్రుల మీద దాడులు మొదలైనాయి. షబ్బీర్ ఆలీ, చిన్నారెడ్డి తదితరులకు అవమానాలు ఎదురైనాయి. ఫరీదుద్దీన్ విషయం మరింత వికటించింది. భూ పంపిణీలో పట్టాలు తీసుకోవడానికి వేదిక మీదకు వచ్చిన మహిళలు తెలంగాణా మాటేమిటని నిలదీశారు. జనంలో ఆ అంశం ఎంత లోతుకు చొచ్చుకుపోయి వుందో ఈ సంఘటన చెప్పకనే చెప్తున్నది. అయితే తనను అల్లరి పెట్టారన్న అలుకతో ఏకంగా మెదక్ జిల్లా బంద్‌కు పిలుపిచ్చాడు ఫరీదుద్దీన్. అంటే తగవుకు రమ్మని పిలుస్తున్నాడన్న మాట. ఇటువంటి అల్లరి చేష్టలను నివారించవలసిన బాధ్యత ముఖ్యమంత్రిది. కానీ ఎందువల్లనో ఆయన వాటిని ప్రోత్సహిస్తున్నాడు. ఒక రకంగా మంట అంటిస్తున్నాడు. దాని సెగ ఎక్కడ ఏ కొంపలార్పుతుందో వూహించలేని విషయం.

1969 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం కానీ, 1972 నాటి జైఆంధ్ర ఉద్యమం కానీ ఒక ఉప్పెనవలె వచ్చాయి. విద్యార్థిలోకం వాటి పట్ల విపరీతంగా ఆకర్షితమైంది. అప్పటి సామాజిక పరిస్థితులు అటువంటివి. ఇప్పటి విద్యార్థులలో ఉద్యమాల ఊసేలేదు. తమ జీవితాలను చక్కదిద్దుకోవడం, జీతాలను పెంచుకోవడం పైనే వారి మనసంతా నిమగ్నమై వుంటున్నది. సాధారణ కాలేజీల్లో మామూలు చదువులు చదివే కొంతమంది మాత్రమే రాజకీయ పార్టీల పట్ల ఆకర్షితులౌతున్నారు. వారికి గాలం వేయడానికి కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నాడు. ఇప్పటివరకు ఒక్క ఉస్మానియా యూనివర్సిటీ ప్రాంగణం లోపల అరకొరగా తప్ప తెలంగాణా ఉద్యమంలో విద్యార్థుల ప్రమేయం లేదు. కానీ కెసిఆర్ కృషి వల్ల జిల్లా కేంద్రాలలో కొద్ది కొద్దిగా వారి పాత్ర కనిపిస్తున్నది. విద్యార్థులు, యువకులు ముందుకు వస్తే, ఉద్రేకాలు కూడా వెన్నంటే వస్తాయి. అది చాలా ప్రమాదకరం.

వీటన్నింటినీ మించి మావోయిస్టులు సైతం దొంగచాటుగా టిఆర్ఎస్ కార్యకర్తలలో కలిసి పోతున్న వార్తలొస్తున్నాయి. పోలీసులు ఎంత ఉధృత స్థాయిలో అణిచివేత అవలంభిస్తున్నా, ఉత్తర తెలంగాణా జిల్లాలలో నక్సలైట్ల ఉనికి మాయం కావడం లేదు. తమ సానుభూతిపరులుగా వుండే వారిని ఎంపిక చేసి, టిఆర్ఎస్‌లోకి ప్రవేశ పెట్టడం నక్సలైట్ల తాజా వ్యూహంగా కన్పిస్తున్నది. దాన్ని తట్టుకోవడం ఎట్లో అర్థంకాక తలలు పట్టుకొంటున్నారు పోలీసులు. మొత్తం మీద ఇప్పటి వరకు ప్రశాంతంగా నడిచిన తెలంగాణా ఉద్యమంలో హింస చోటుచేసుకొనే సూచనలు కన్పిస్తున్నాయన్నది నిజం. ముందు ముందు ఇదొక తీవ్రమైన శాంతి భద్రతల సమస్యగా మారే ప్రమాదమూ గోచరిస్తున్నది.

# మంత్రిపదవులు గల్లంతు - కార్పొరేషన్లు గోవిందా!

తెలంగాణా చిచ్చు శ్రుతిమించి పోవడం, ఢిల్లీలో తన పరపతి క్షీణించడం, అసమ్మతి వాదులకు నోరు పెరిగిపోయి తన రాజీనామానే కోరే పరిస్థితులు ఏర్పడడం వంటి పరిణామాలు ముఖ్యమంత్రిని బాగా కలత పెడుతున్నాయి. దాని ప్రభావం ఆయన మీద కంటే, ఆయన్ను నమ్ముకున్న కార్యకర్తల మీద అధికంగా పడుతున్నది. రాష్ట్రంలో దాదాపు మూడువేల కార్పొరేషన్ ఛైర్మన్, డైరెక్టర్ పదవులున్నాయి. ఏడాది పై నుంచి వాటి నియామకాలను వాయిదా వేస్తూ వస్తున్నాడు. వాటి జోలికి వెళ్తే కందిరీగల తుట్టె కదిలించినట్లౌతుందని భయం. ఎన్నికలు దగ్గర పడ్డాయి కాబట్టి, నియోజకవర్గాలలో పార్టీ అవసరాల ప్రాతిపదిక మీద ఆ నియామకాలను పూర్తి చేయాలని ఈ మధ్యనే నిర్ణయం తీసుకున్నాడు. కానీ రాష్ట్రంలో ఇప్పుడున్న అరాచక పరిస్థితుల దృష్ట్యా కార్పొరేషన్ల జోలికి వెళ్లడం నిప్పుతో చెలగాటమాడడం అని హడలి పోతున్నాడు ముఖ్యమంత్రి. ఇప్పటికే పదిహేను మంది నాయకులు అసమ్మతి కుంపటి వెలిగించి చలి కాచుకొంటున్నారు. కార్పొరేషన్లు పూర్తి చేస్తే, ఇక పదవులు రావని నిర్ధారణ అవుతుంది కాబట్టి వీరందరూ రెచ్చిపోయే ప్రమాదం వుంది.

బడ్జెట్ సమావేశాల తర్వాత చిట్టచివరి క్యాబినెట్ విస్తరణ జరపాలని తలపెట్టి వుండినాడు ముఖ్యమంత్రి. ఇటు ప్రభుత్వ నిర్వహణలో, అటు పార్టీ ప్రయోజనాలలో ఉపయోగపడని మంత్రులు పదిమంది వరకు వున్నారని; వారందరినీ తొలగించి, ఎన్నికల అవసరాలకు ఉపయోగపడే కొత్త వారితో నింపాలని తలపోస్తున్నట్లు వార్తలొచ్చాయి. తెలంగాణా రచ్చతో ఆ విస్తరణ ప్రతిపాదనను పిల్లెత్తుక పోయింది. ఢిల్లీ నుంచి దానికి అనుమతి తెచ్చుకునే అవకాశం లేకపోవడం ఒక సమస్య అయితే, ఎమ్మెల్యేలు రెచ్చిపోయి తిరగబడతారన్న జంకు మరొకటి. విస్తరణలు, కార్పొరేషన్ నియామకాలు చేపట్టి మనశ్శాంతి దూరం చేసుకునే కంటే వాటి జోలికి వెళ్లక పోవడమే ఉత్తమమన్న నిర్ణయానికి వచ్చారట ముఖ్యమంత్రి. అయ్యో పాపం కాంగ్రెస్ కార్యకర్తలు.

సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్
6455555, 9949555444

# ఉత్తరక్రియలు



జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ।
తస్మా దపరిహార్యే ఽర్థే న త్వం శోచితు మర్హసి॥

అనురాగానికి ప్రతిరూపంగా, ఆత్మీయతకు వుపమానంగా
తన మనసులోని తియ్యదనాన్ని మా అందరికి పంచి, లాలించి, పాలించి
మా హృదయాలలో ప్రేమ పుష్పాలు పూయించిన అమృతమూర్తి
**శ్రీ నాగారెడ్డి రామచంద్రారెడ్డి** గారు
తేది 18-01-2008 శుక్రవారం నాడు భగవత్ సాన్నిధ్యానికి దివికేగారు
ఆ చల్లటి తలపులు మా గుండెలలో కోవెల గంటల వలే సవ్వడి చేస్తూనే ఉంటాయి.

**: పెద్దకర్మ :**

తేది 29-01-2008 మంగళవారం "నిలుపు"
తేది 30-01-2008 బుధవారం "ఎత్తురేవు"
నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, చెర్లోపాళెం గ్రామంలోని
మా స్వగృహము నందు జరుగును.

**శ్రీ నాగారెడ్డి రామచంద్రారెడ్డి**
జననం : 15-10-1937 మరణం : 18-01-2008

భార్య : నాగారెడ్డి సులోచనమ్మ

కుమార్తె : బెజవాడ శరణ్య
అల్లుడు : బెజవాడ సురేష్ రెడ్డి
మనుమడు : బెజవాడ నిషాంత్
కుమారుడు : నాగారెడ్డి శైలేష్‌కుమార్‌రెడ్డి
కోడలు : నాగారెడ్డి సాహితి
మనుమడు : నాగారెడ్డి సాయి ష్రవణ్

Edited, Printed and Published by N. Dolendra Prasad, Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.